ఈనాడు
తూర్పుగోదావరి

శనివారం 7 ఏప్రిల్ 2018 •• 16 పేజీలు

# ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నమూనా ఎంసెట్ పరీక్ష

**భానుగుడిసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే:** భారత విద్యార్థి సమాఖ్య(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆన్‌లైన్ నమూనా(మోడల్) ఎంసెట్ నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి టి.రాజా అన్నారు. పరీక్షకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్, రెక్టార్ కె.పూర్ణానందం, ఎంసెట్ కన్వీనర్ సీహెచ్ సాయిబాబా తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఏప్రిల్ 10 నుంచి 13 వరకు సీట్ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. సూరంపాలెం ఆదిత్య, కాకినాడ విద్యుత్‌నగర్ ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల, కోరింగలోని కైట్ కళాశాలలో ఈ పరీక్ష జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి పరీక్షలు రాయడం వల్ల విద్యార్థుల శక్తిసామర్థ్యాలు బయటపడతాయన్నారు. కన్వీనర్ టి.రాజా మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా నమూనా ఎంసెట్ పరీక్షను నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ కె.పూర్ణానందం, డీఏపీ సత్యనారాయణ, ప్రొఫెసర్ ఆలపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.